ఉపాధి హామీ పనులపై నిర్లక్ష్యం వీడాలి

● నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి,మార్చి 02 ప్రభాతవార్త: ఉపాధి హామీ పనులను పర్యవేక్షించకుండా నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హెచ్చరించారు. ప్రతి గ్రామ పంచాయతీలో సోమవారం నుంచి కూలీల సంఖ్య వంద మందికి మించి ఉండాలని సూచించారు. శనివారం మక్తల్ మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఉపాధి హామీ పనులపై పంచాయతీ కార్యదర్శులు, ఎపిఓ, టిఎలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కూలీలకు ఇచ్చే డబ్బులు పెండింగ్‌లో పెట్టకుండా చెల్లిస్తే కూలీల సంఖ్య పెరుగుతుందన్నారు. గ్రామాల వారిగా ఉపాధి పనులకు ఎంత మంది కూలీలు వస్తున్నారనే విషయాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. చాలా గ్రామాల్లో 50 నుంచి 70 మందికి పైబడి కూలీలు రాకపోవడానికి కారణాలు ఏమిటని పంచాయతీ కార్యదర్శులను ఆయన ప్రశ్నించారు. జాతరలు,పెళ్లిళ్లు ఉండటం వల్ల కూలీలు పనులకు రావడం లేదని కార్యదర్శులు కలెక్టర్‌కు తెలిపారు.ఈ నెల4 నుంచి అన్ని గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచి ఉపాధి పనులను నాణ్యతతో చేయించాలని కలెక్టర్ సూచించారు. మస్టర్లను సక్రమంగా నిర్వహించి, కూలీలకు డబ్బు చెల్లింపులు పెండింగ్‌లో పెట్టరాదన్నారు. ఎంత మంది కూలీలు వస్తే అంతమంది హాజరును నమోదు చేసి ఎపిఓకు సమాచారం ఇవ్వాలన్నారు. గతవారం వచ్చిన కూలీల సంఖ్య కంటే వచ్చేవారం ఆ సంఖ్యను పదిశాతం పెంచి పనులు చేయించాలని సూచించారు. 220 కంటే తక్కువ వేజ్ ఉంటే పంచాయతీ కార్యదర్శులు సరిగ్గా పని చేయడం లేదనేది స్పష్టమవుతుందని ఆయన తెలిపారు. వర్క్‌సైట్‌కి వార్డు అండ్ వాచ్ ఉండాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో సిసి రోడ్లు ఏఏ గ్రామాలలో వేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. మక్తల్ మండలంలో 800మస్టర్లు మిగిలి ఉన్నాయని ఆయన తెలిపారు. ట్యాంకర్ల పేమెంట్‌ను పూర్తిగా చెల్లించాలని ఆదేశించారు. చెప్పేవాళ్లు ఎక్కువయ్యారని, చేసేవాళ్లే తక్కువ ఉన్నారని కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. గ్రామాలలో పిలిస్తే వంద మంది కూలీలువచ్చే విధంగా పంచాయతీ కార్యదర్శుల పనితనం ఉండాలని ఆయన తెలిపారు. మల్టీపుల్ పనులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. కూలీలకు డబ్బులు చెల్లించే విషయంలో బిపిఎం ఆలస్యం చేస్తున్నారని, పింఛన్లను పంపిణీ చేసిన తర్వాతే ఉపాధి కూలీల డబ్బులు చెల్లిస్తామని బిపిఎలు తేల్చిచెబుతున్నారని పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ బిపిఎంలతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఎంపిడిఓకు సూచించారు. నదితీర గ్రామాలలో ఉపాధి పనులు ఎలా కొనసాగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.గత నాలుగు నెలల నుంచి ట్యాంకర్ల పేమెంట్లు చెల్లించారా?లేదా అని ప్రశ్నించారు. కూలీలు బిల్లులు గాని ట్యాంకర్ల బిల్లులుగాని పెండింగ్‌లో లేనట్లు చూసుకోవాలన్నారు. గ్రామాల వారిగా జాబ్‌కార్డులు ఎన్ని ఉన్నాయని కార్యదర్శులు అడిగారు. ఇకపై ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యతో పాటు నాణ్యతను కూడా పెంచాలని, పనితీరు మెరుగుపర్చుకోకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కలెక్టర్ సున్నితంగా హెచ్చరించారు. సమావేశంలో ఎంపిడిఓ గోవిందరాజు, ఉపాధి ఎపిఓ, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి,మార్చి2 ప్రభాతవార్త: జిల్లాలోని మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని, ఎవరైనా గైర్హాజరు అయ్యారా అని కళాశాల ప్రిన్సిపల్‌ను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రం ప్రాంగణంలోకి బయటి వాళ్ళు ఎవరూ రారాదని, అలాగే కేంద్రంలో ఉన్న సిబ్బంది నీళ్లు, టీ తీసుకువస్తామని బయటికి వెళ్లరాదని కలెక్టర్ ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. కళాశాలలో ఉన్న తరగతి గదులను పరిశీలించారు. మొదటి అంతస్తులో ఉన్న గదులను దేనికోసం వినియోగిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మక్తల్ తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి నమూనా ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానాన్ని చూశారు. అక్కడే ఉన్న ఎన్నికల విభాగం గదిని పరిశీలించి, అక్కడ సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. ఆ తర్వాత మక్తల్ పట్టణంలోని చెరువు (మిని ట్యాంక్ బండ్)కు ఇటువైపున గల 400 సర్వే నంబర్‌లోని 4 ఎకరాలకు పైగా ఉన్న ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఆ భూమిలో కొంతభాగం స్మశాన వాటిక ఉందని,మిగతా భూమి ఖాళీగానే ఉందని సర్వేయర్ కలెక్టర్‌కు తెలిపారు. కార్యక్రమంలో మక్తల్ తహసిల్దార్ సువర్ణరాజ్, గిర్దావర్ విజయ్‌కుమార్, సర్వేయర్ బాలరాజు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

నాగర్‌కర్నూల్ బరిలో భరత్

◆ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా టికెట్ ఖరారు చేసిన పార్టీ అధిష్టానం
◆ హర్షం వ్యక్తం చేస్తున్న అభిమానులు, పార్టీ శ్రేణులు

మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి2, ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా నాగర్‌కర్నూల్ సిట్టింగ్ ఎంపీ రాములు తనయుడు, కల్వకుర్తి జెడ్పీటీసీ భరత్ పేరును ఖరారు చేస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నది. రాములుకు మొదటి నుంచి జిల్లాలోపట్టు ఉండడం, అజాతశత్రువుగా పేరు ఉండడం, విద్యావేత్త కావడం ఆయనకు కలిసి వచ్చే అంశాలుగా చెప్పవచ్చు.అచ్చంపేట శాసనసభ్యుడిగా మూడు సార్లు గెలిచి, ప్రస్తుతం నాగర్‌కర్నూల్ ఎంపీ గా కొనసాగుతున్నారు. అయితే తండ్రి బాటలోనే తనయుడు నడుస్తూ పార్టీలకు అతీతంగా అందరితో సౌమ్యంగా మెలగడం భరత్‌కు వెన్నెతోపెట్టిన విద్య.

బీజేపీలో చేరిన ఎంపీ రాములు, చిత్రంలో భరత్ (ఫైల్)

గెలుస్తాడనే టికెట్ కేటాయింపు : బీఆర్ఎస్ పార్టీ తనను దూర పెట్టడం కారణంగా గౌరవం లేని చోట ఉండొద్దని నిర్ణయించుకున్న ఎంపీ రాములు ఇటీవలే బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. చేరికల సందర్భంగా తన కుమారుడికి ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరడంతో పార్టీ అధిష్టానం ఆ ఆమేరకు సాధ్యసాధ్యాలు గెలుపు అవకాశాలు అంచనా వేసి, సర్వే రిపోర్ట్ ఆధారంగా టికెట్ కేటాయించినట్లు సమాచారం. బీజేపీ నాయకురాలు బంగారు శృతి కొతకాలంగా టికెట్ ఆశిస్తూ వస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలో ఆమెకు సర్దిచెప్పి భరత్‌కు కేటియించినట్లు తెలుస్తున్నది. ఎంపీ రాములు చేరికతో బీజేపీకి బలం చేకూరిందని చెప్పవచ్చు. అయితే రాములుకు ఉన్న పేరుతోపాటు వ్యక్తిగత ఇమేజ్ కూడా భరత్‌కు తోడై గెలిచే అవకాశాలు ఉన్నట్లు పార్టీ వర్గాలు కూడా భావిస్తున్నాయి.

తేలని మహబూబ్‌నగర్ అభ్యర్థిత్వం : మొదటి నుంచి మహబూబ్‌నగర్ ఎంపీ సీటుకు గట్టి పోటీ నడుస్తున్నది. ఓ వైపు బీసీ నినాదంతో బండారి శాంతి కుమార్ గట్టి ప్రయత్నాలు చేస్తుండగా టికెట్ తనకే వస్తుందంటూ బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే టికెట్ తనకే కేటాయించాలంటూ మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి కూడా తనదైన శైలిలో ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. ఈక్రమంలో అధిష్టానం కూడా టికెట్ ఎవరికి కేటాయించాలో అర్థం కాక మొదటి జాబితాలో పేరు ఖరారు చేయనట్లు సమాచారం. ముగ్గురులో టికెట్ మా నాయకుడికి వస్తుందంటే, మా నాయకురాలికి వస్తుందంటూ పార్టీలోనే జోరుగా చర్చలు సాగుతుండగా, ఎంపీ అభ్యర్థిత్వంపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది. మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఎవరో తెలియాలంటే మరో రెండు, మూడు రోజులు వేచి ఉండాల్సిందే.

ప్రజా ఆశీస్సులతో ముందుకు.. : పోతుగంటి భరత్, నాగర్‌కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి

నాకునాగర్‌కర్నూల్ ఎంపీగా బీజేపీ టికెట్ కేటాయించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు. గెలుస్తాననే నమ్మకంతో నాకుటికెట్ కేటాయించారు. వారి నమ్మకం, ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతాం. నాన్న మొదటి నుంచి నల్లమల ప్రాంతంలో ఉంటూ ఇక్కడి ప్రజలకు, అచ్చంపేట ప్రాంతానికి, నాగర్‌కర్నూల్ జిల్లాకు, మూడు దశాబ్దాలకు పైగా సేవ లందిస్తూ వస్తున్నారు. నాన్న మంచితనం, ప్రజల బలం, పార్టీ శ్రేణులు, నాయకుల సహకారంతో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతాం.

నిండు జీవితానికి రెండు చుక్కలు

● నేటి నుండి 5వ వరకు పోలియో చుక్కల కార్యక్రమం
● చిన్నారులందరికి వేసేలా అన్ని ప్రణాళికలు తయారు చేసిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది

సంబంధించిన అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ (ఫైల్)

వనపర్తి ప్రతినిధి, మార్చి 02, ప్రభాతవార్త: పోలియో బారిన చిన్నారులు (0 నుండి 5 సంవత్సరాలు) పడకుండా ఉండేందుకు గాను పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఈ నెల 3 వ తేది నుండి 5వ తేది వరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అన్ని ప్రణాళికలను సిద్ధం చేశారు.జిల్లా వ్యాప్తంగా 339 కేంద్రాల్లో (ఒక్కో కేంద్రంలో అంగన్‌వాడి, ఆశా, హెల్పర్, ఏఎన్ఎంలు మొత్తం 1356 మంది సిబ్బంది), పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జిల్లాలోని 255 గ్రామ పంచాయతీలు, 5 మున్సిపాలిటిలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ముఖ్యమైన చౌరస్తాలో పోలియో చుక్కలు వేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇమ్యూనైజేషన్ (జిల్లా వ్యాధి నిరోధక టీకాల) అధికారి తెలిపారు. హైరిస్క్ కేంద్రాలను గుర్తించి సూపర్ వైజర్ల ఆధ్వర్యంలో ఇటుక బట్టీలు, ఇతర పరిశ్రమల్లో చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నారు. ఈ నెల 3వ తేది నుండి పోలియో బూత్‌లలో చిన్నారులకు పోలియో చుక్కలను వేసేలా , 4వ తేదిన సిబ్బంది ప్రతి ఇంటింటికి వెళ్లి (పోలియో బూత్‌కు రాని) చిన్నారులకు , 5వ తేదిన మిగిలిన ఇండ్లకు వెళ్లి ప్రతి చిన్నారికి (100 శాతం) పూర్తి చేసేలా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలను తీసుకుంటున్నారు.

జిల్లా వ్యాప్తంగా పోలియో కార్యక్రమాల వివరాలు: జిల్లా వ్యాప్తంగా చిన్నారులు 54,456 మంది, 339 పోలియో బూతులు , మైగ్రేషన్ (వలసలు వచ్చిన కుటుంబాల చిన్నారులు మంది కోసం)122 స్థలాలను గుర్తించగా అందులో 426 మంది చిన్నారులు,13 మొబైల్ టీంలు,12 ప్రధాన చౌరస్తాలను గుర్తించి పోలియో చుక్కలను వేయనున్నారు.

సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం: జిల్లాలోని చిన్నారులందరికి పల్స్ పోలియో చుక్కలు వేసేలా అన్ని రకాల చర్యలను తీసుకోవాలని సూచిస్తూ గత నెల 19 వ తేదిన కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేవాన్ని నిర్వహించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా తీసుకునే చర్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను వేయించాలి : తేజస్ నందలాల్ పవార్, జిల్లా కలెక్టర్

పల్స్ పోలియో చుక్కలు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి చిన్నారికి వేసేలా అన్ని రకాల ప్రణాళికలను సిద్ధం చేశారు. తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకుని పోలియో బూత్‌ల వద్దరకు తమ చిన్నారులను తీసుకుని వచ్చి పోలియో చుక్కలను వేయించాలి. ఇప్పటికే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచనలను సైతం చేయడం జరిగింది. పలు శాఖల సమన్వయంతో జిల్లాలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేస్తాం.

మైనర్ విద్యార్థినీపై అత్యాచారయత్నం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 02 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిపై అదే గ్రామానికి చెందిన యువకుడు అత్యాచార యత్నానికి పాల్పడ్డ సంఘటన శనివారం ఆలస్యంగా వెలుగు చూసింది. నాగర్‌కర్నూల్ ఎస్ఐ దామోదర్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని గుడిపల్లి గ్రామానికి చెందిన చిట్యాల రాజేష్ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థినిపై ఇంట్లో ఎవరు లేని సమయంలో మాట మాట కలుపుతూ అత్యాచారయత్నం చేయబోగా అమ్మాయి గట్టిగ కేకలు వేస్తూ బయటకు పరుగులు తీసింది. అనంతరం జరిగిన సంఘటనను కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలకు చెప్పి పంచాయతీకి పిలువడంతో నిందితుడు పరారీలో ఉన్నాడు. దీంతో కుటుంబ సభ్యులకు తమ న్యాయం చేయాలని సూచిస్తూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దామోదర్ పేర్కొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు

గద్వాల ప్రతినిధి మార్చి2 ప్రభాతవార్త: ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. శనివారం గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. కేంద్రంలో సీసీ కెమెరాలు, వసతులు, పరీక్షా నిర్వహణ తీరును ఆరా తీశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్‌కు అధికారులు వివరించారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పకుండా ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు సెల్‌ఫోన్లు తీసుకురాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రంలో మొత్తం 369 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 12 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు సంబంధిత అధికారులు కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హృదయ్ రాజ్, కళాశాల ప్రిన్సిపల్, చీఫ్ ఎగ్జామినర్ తదితరులు ఉన్నారు.

ఐదు నిమిషాల ఆలస్యం.. అనుమతించని పరీక్ష నిర్వాహకులు

మహ్మదాబాద్,మార్చి 2 ప్రభాతవార్త: ఇంటర్మీ డియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు జరుగుతుండడంతో శనివారం ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పేపర్ పరీక్ష ఉదయం 9 గం.లకు ప్రారంభమైంది. ఉమ్మడి మండలంలో నంచర్ల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో గండీడ్ మండలం విశ్వభారతి కళాశాలలో చదువుతున్న జి.నందిని నంచర్ల గురుకుల పాఠశాలలో పరీక్షలు రాస్తుంది. శనివారం పరీక్షా కేంద్రానికి ఆమె ఆలస్యంగా చేరుకుంది. ప్రభుత్వం ఒక్కనిమిషం మినహాయింపుతో ఐదు నిమిషాల వరకు ఇచ్చినా కూడా ఆమె 9 నిమిషాలు ఆలస్యంగా వచ్చిందని పాఠశాల ప్రిన్సిపల్ ఆమెను పరీక్షలు రాయడానికి అనుమతించలేదు. దీంతో విద్యార్థిని రోదిస్తూ చాలాసేపటి వరకు పరీక్షకు అనుమతించాలని వారిని వేడుకుంది. అయినా వారు అనుమతి ఇవ్వకపోవడంతో నిరాశతో వెనుదిరిగింది.

గేటు దగ్గర రోదిస్తున్న విద్యార్థిని

ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకోసం పని చేయాలి

◆ ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది
◆ ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

ఇటిక్యాల,మార్చి 02 ప్రభాతవార్త: త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం కార్యకర్తలు సైనికులులా పని చేయాలని ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఇటిక్యాల ఎర్రవల్లి మండలాలలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పార్టీ పటిష్టం కోసం ఎంపి అభ్యర్థి గెలుపుకోసం ప్రతి ఒక్కరు పని చేయాలని ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలకు స్పష్టం చేశారు. శనివారం మండల పరిధిలోని కొండేరు శివారులో ఏర్పాటు చేసిన ఇటిక్యాల ఎర్రవల్లి మండలాల ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలనలో రైతులకు రైతుబంధు,మరో రెండు నెలలు అనంతరం పెంచిన పింఛన్లు అందుతాయని అలాగే నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అర్హులైన వారికి గ్రామాలలోని కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు అందిస్తారని కార్యకర్తలకు వివరించారు. ఇందిరమ్మ కమిటీలను సకాలంలో పూర్తి చేయాలని త్వరలో జరిగే ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పని చేయాలని సూచించారు. కార్యకర్తలలో బేదాభిప్రాయాలు ఉండరాదని అందరూ కలసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతం కోసం పని చేయాలన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో ప్రజలు తనను ఓడించిన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అలంపూర్ నియోజకవర్గంలోని అన్ని రకాల అభివృద్ధి పనులు చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్నారు. ఇటిక్యాల మండలంలోని నెట్టెంపాడు ప్యాకేజీ పెండింగ్ పనుల కోసం నిధుల మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలనలో ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తుండగా ఈనెల 6వ తేదీ నుండి అలంపూర్ జోగులాంబ నుంచి అచ్చంపేట వరకు పాదయాత్ర చేస్తున్నట్లు పాదయాత్రను కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇదే సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నర్సింలు యాదవ్, మహేష్ యాదవ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ వారికి కాంగ్రెస్ కండువావేసి పార్టీలోకి స్వాగతించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి, జోగుల రవి, వెంకటేష్ యాదవ్, రుక్మానందరెడ్డి, వడ్డేపల్లి జడ్పీటిసి రాజు, కలుగొట్ల తేజ, శ్యామ్‌రావు, నీలి శ్రీనివాసులు, జయచంద్రరెడ్డి, మధునాయుడు, ప్రభాకర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రాజ్‌కుమార్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు రాధమ్మ, బజారప్ప, ఎంపిటిసిరాముడు, కుమార్, లోకారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రుక్మానందరెడ్డి, ఈదన్ననాయుడు, ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

కాంగ్రెస్‌లో చేరిన వారిని పార్టీలోకి స్వాగతిస్తున్న సంపత్‌కుమార్

హాస్టల్ వార్డెన్ సస్పెన్షన్..!!

మహబూబ్‌నగర్,మార్చి2,ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ బాయిస్ హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్న సనాతన బాలస్వామి సస్పెన్షన్‌కు గురయ్యారు.ఈ మేరకు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ జోన్-7 అపాయింటింగ్ అథారిటీ బాలస్వామిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వు జారీ చేశారు.బాలస్వామి గత నెల 15న గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా భూత్పూర్ కేఎంఆర్ ఫంక్షన్ హాల్ సభనేర్పాటు చేయగా సదరు బాలస్వామి తానే ఉత్సవాలకు ప్రత్యేకాధికారినంటూ చెప్పుకుని ర్యాలీలో పాల్గొనడంతో పాటు సభవేదికపై ఎమ్మెల్యే జీఎంఆర్ పక్కనే కూర్చుని మండల అధికారులు,ప్రజాప్రతినిధులకు ఎలాంటి అవకాశం ఇవ్వక పోగా ఆగ్రహించిన మండల పరిషత్ చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి ఇతర అధికారులు ప్రోటోకాల్ పాటించలేదంటూ పేర్కొంటూ సనాతన బాలస్వామిపై జిల్లా ఉన్నతాధికారులకు ఫోన్ చేసి అతనిపై ఆరా తీయగా అసలు విషయం బయటపడింది.తాము ఎవరిని కూడా ఉత్సవాలకు ప్రత్యేకాధికారులను నియమించలేదని జిల్లా ఉన్నతాధికారులు తేల్చి చెప్పడంతో బాలస్వామిని భూత్పూర్ ఎంపిపి ఇతర అధికారులు నిలదీయగా సదరు సనాతన బాలస్వామి బిక్క మొహం వేశారు.తానే ఉత్సవాలకు ప్రత్యేకాధికారినంటూ వార్డెన్ హల్‌చల్ చేసి వార్డెన్ అన్న హెడ్డింగ్‌లతో ప్రముఖ దినపత్రికలలో వార్తలు రాగా దీని ఆధారంగా బాలస్వామిపై విచారణ ఆదేశించగా, తాను ఎలాంటి హల్‌చల్ చేయలేదంటూ బాలస్వామి ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందని జిల్లా కలెక్టర్ సనాతన బాలస్వామిని సస్పెండ్ చేస్తు గత నెల 26న ఉత్తర్వు జారీ చేశారు.ఆయన స్థానంలో ధర్మాపూర్‌లో గర్ల్స్ ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో వార్డెన్‌గా పని చేస్తున్న పద్మకు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వు జారీ అయింది.

6న పాలమూరుకు సీఎం

ప్రజాదీవెన సభకు హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
ఆహ్వానం పలికిన సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా, ఎమ్మెల్యేలు

మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి2 ప్రభాతవార్త: పాలమూరు ప్రజాదీవెన సభతో సీఎం రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ప్రచార శంఖారావం పూరించేందుకు పార్టీ నాయకత్వం నిర్ణయించింది. ఈనెల 6వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవిఎస్ కళాశాల మైదానంలో భారీ బహిరంగసభ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నది.పాలమూరు ప్రజాదీవెన సభతో పార్లమెంట్ ఎన్నికల శంఖారావం సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు,మహబూబ్‌నగర్ ఎంపిఅభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పాలమూరు న్యాయయాత్ర ముగింపు సభ నిర్వహించనున్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌రెడ్డి, జి.మధుసూదన్, వీర్ల పల్లి శంకర్,వాకిటి శ్రీహరి,అనిరుధ్‌రెడ్డితో కలిసి సీఎంరేవంత్‌రెడ్డికి ఆహ్వానం పలికారు. రాష్ట్రంలోనే మొదటి ఎంపి టికెట్ పాలమూరు అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డిని, సీఎం రేవంతరెడ్డి కోస్గి సభలో ప్రకటించిన విషయం తెలిసిందే.ఈక్రమంలో చల్లావంశీచంద్‌రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు.ఇప్పటికే పాలమూరున్యాయయాత్ర పేరుతోమహబూబ్‌నగర్ పార్లమెంట్‌సెగ్మెంట్‌లోని ఏడుఅసెంబ్లీ నియోజకవర్గాల్లోయాత్ర నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. గత పదిహేను ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అవినీతి అక్రమాల ను, ఎక్కడికక్కడే ఎండగడుతూ ప్రజాసమస్యలను తెలుసుకుంటూ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పాలమూరు న్యాయయాత్ర ముగింపు సభకు ముఖ్య అతిథిగా సిఎం రేవంత్‌రెడ్డిహాజరు కానున్న నేపథ్యంలో పార్టీ శ్రేణులు సభ ఏర్పాట్

ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి

శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహిస్తున్న అధికారులు

కెటిదొడ్డి, మార్చి 02 ప్రభాతవార్త: మండల కేంద్రంలో శనివారం తహసిల్దార్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల శ్రీపాదరావు 83వ జయంతి వేడుకలను కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి తహసిల్దార్ సాహిదాబేగం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అసెంబ్లీలో స్పీకర్‌గా వ్యవహరించారని ఆయన చేసిన సేవలు గురించి స్మరించుకున్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ శివశంకర్, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ భీమయ్య, మండల గిర్దావరి దేవేందర్‌రెడ్డి, నాయకులు కె. విష్ణుచిత్తుడు, కంప్యూటర్ ఆపరేటర్లుకుమార్, తిరుపతి, గణపతి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాల మార్చి2 ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని శనివారం తాహసిల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి తాహసిల్దార్ నరేందర్, సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐ భీమ్‌సేన్‌రావు, సిబ్బంది తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారికంగా తాహసిల్దార్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని నిర్వహించినట్లు తాహసిల్దార్ నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూకార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి చేరిక

ఇటిక్యాల మార్చి2 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొండపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు నరసింహులు యాదవ్, వేముల గ్రామానికి చెందిన అడ్వకేట్ మహేశ్ యాదవ్ వీరితో పాటు నుండి శనివారం ఎర్రవల్లి చౌరస్తా సమీపంలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూరు మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా వేసి పార్టీలోకి స్వాగతించారు. త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిని గెలిపించినందుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సూచించారు.

శ్రీశైలంకు బయలుదేరిన శివస్వాములు

మల్దకల్ మార్చి2 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం చర్ల గార్లపాడు గ్రామంలో శివస్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. మార్చి 8న మహాశివరాత్రి సందర్భంగా మండల దీక్ష, అర్ధ మండల దీక్ష స్వీకరించిన శివ స్వాములు ఈ దీక్షా విరమణ సమయంలో జ్యోతిర్ముడిని శ్రీశైలంలో సమర్పిస్తారు. శనివారం తెల్లవారు జామున శివుడికి అభిషేకాలు నిర్వహించి, అనంతరం జ్యోతిర్ముడి వేసు కుని చెర్లగార్లపాడు గ్రామం నుండి శివస్వాములు 25 మంది శ్రీశైలంకి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. వీరిని గ్రామంలోని ప్రజలు శివభక్తులు, శివ నామస్మరణంతో ఊరేగింపుగా తిరిగిపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలు, శివ భక్తులు, చిన్నారులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

మల్దకల్ మార్చి2 ప్రభాతవార్త: గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం మంగంపేట గ్రామంలో శనివారం 4 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు కాంగ్రెస్ నాయకులు అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోపాల్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసి దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం అడుగు లేస్తుంది. అందులో భాగంగానే ప్రతి గ్రామంలో వీధి రోడ్లు ఉండాలన్న ఉద్దేశంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలు తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరాంజనేయులు, గోవర్ధన్, గోపాల్, పెద్దఆంజనేయులు, ఎర్రన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

వామపక్షాల యూనిటీ మహాసభలను జయప్రదం చేయండి

ఆత్మకూర్ మార్చి2 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా మూడు ఎంఎల్ఏ పార్టీలు కలిసి ఓంపక్షాల మహాకూటమిగా ఏర్పాటు అవుతున్న సందర్భంగా మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మంలో జరగనున్న యూనిటీ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం రోజు వారు ఆత్మకూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ దేశంలోని 12రాష్ట్రలలో ఉద్యమాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పార్టీలు ఏకతాటిపైకి వచ్చి సిపిఐ ఎమ్మెల్యే మాస్ లైన్ గా ఏర్పడును. నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న యూనిటీ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో హాజరై హోమ పక్ష భావాలు కలిగిన కార్యకర్తలు జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా నాయకులు రాజన్న, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఆర్డిఓ రామచందర్‌ను కలిసిన ట్రస్టు చైర్మన్ సోమనాద్రి

ఇటిక్యాల మార్చి2 ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదిలీలలో భాగంగా గద్వాలకు కొత్త రెవెన్యూ డివిజనల్ అధికారిగా రామచందర్ పదవి బాధ్యతలు చేపట్టారు. శనివారం మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన పోతురాజు శంకరమ్మ సేవాదళం ట్రస్టు చైర్మన్ పోతురాజు సోమనాద్రి మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఇక్కడ ఆర్డివోగా పని చేస్తూ బదిలీపై వెళ్తున్న చంద్రకళను కలిశారు.

కొనసాగుతున్న మునిరంగస్వామి జాతర మహోత్సవాలు

- ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్
- జాతరలో భక్తులకు అన్నదానం నిర్వహించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు..
- కన్నుల పండువగా శకటోత్సవాలు(బండ్లు).. వేలాదిగా పాల్గొన్న భక్తులు



విద్యుత్ దీపాలతో వెలిగిపోతోన్న మునిరంగస్వామి రథం(తేరు)

భూత్పూర్, మార్చి2, ప్రభాతవార్త: భూత్పూర్‌లో వెలసిన మహిమాన్విత చింతలమునిరంగస్వామి వార్షిక బ్రహోత్సవాలు మూడో రోజు కన్నుల పండువగా జరుగుతున్నాయి. బ్రహోత్సవాలు గత నెల 29న ఆరంభమయ్యాయి. తొలిరోజు స్వామివారి ఆభరణాలతో ఊరేగింపు, ఆలయ ప్రవేశం, రెండో రోజు స్వామి రథోత్సవం(తేరు) శుక్రవారం రాత్రి పొద్దుపోయే దాకా నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. భూత్పూర్‌తో పాటు సమీప మండలాలు, జిల్లాలు, రాష్ట్రాల నుంచి అసంఖ్యాకమైన భక్తులు చేరుకుని తేరు లాగి మునిరంగస్వామి పట్ల తమకున్న భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. సాక్షాత్తు దేవాధిదేవుడైన శ్రీమహావిష్ణువు అవతారమే మునిరంగస్వామి అని భక్తుల ప్రగాఢ విశ్వాసం. డప్పుల వాయిద్యాలు, బాజాభజంత్రీలు, భజనపరులు, భక్తుల కోలాటాలతో స్వామి ఆలయం నుంచి భూత్పూర్ చౌరస్తా వరకు దాదాపు రెండు కిలోమీటర్ల మేర భక్తులు బారులు తీరి రథోత్సవాన్ని తిలకించారు. జాతరలో అన్నదానం నిర్వహించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి మురళిధర్‌గౌడ్, భవాని దంపతులు: ప్రతీ ఏటా జాతరలో ఆకలిగొన్న భక్తులు, చిన్న చిన్న వర్తక వ్యాపారస్తులకు, బడ్డీకొట్లు పెట్టుకుని బతుకుబండి లాగుతున్న అన్నార్థులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి మురళిధర్‌గౌడ్, భవాని దంపతులు అన్నదానం నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో శనివారం జాతరలో మురళిధర్‌గౌడ్, భవాని దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, భూత్పూర్ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డిలు ప్రారంభించారు. అన్నదాతలు టి మురళిధర్‌గౌడ్, భవాని దంపతులు మున్సిపల్ చైర్మన్, ఎంపిపిలతో కలిసి స్వయంగా భక్తులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, బోరింగ్ నర్సింహులు, సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్, సత్తూర్ వెంకటేష్‌గౌడ్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, గడ్డం యాదయ్య, గడ్డం ప్రేమ్, గడ్డం రాములు, వడ్ల బ్రహ్మయ్య, పులగుర్ల మల్లేష్, మొహ్మద్ ఆహ్మద్, మొహ్మద్ సాధిక్, గడ్డం డీలర్‌నర్సింహ్మ, సత్తూర్ సురేష్‌గౌడ్, మేకల సత్యనారాయణ, తూము శ్రీనివాస్‌రెడ్డి, జైదు శ్రీనివాసులు, గొడుగు వెంకటరాజు, గడ్డం శ్రీనివాసులు, బజార్ పరుశురాం, మునిస్వామి, భీమస్వామి, మండి ఆటో వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా శకటోత్సవాలు (ఎడ్లబండ్ల ప్రదర్శన)...

జాతరలో మూడో రోజైన శనివారం శకటోత్సవాలు (బండ్ల ప్రదర్శన) భక్తులు కన్నుల పండువగా నిర్వహించారు. శకటోత్సవాలను మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటుస్థానిక వార్డు కౌన్సిలర్ నాగమ్మ, ఉత్సవ నిర్వహకులు టి మురళిధర్‌గౌడ్, సత్తూర్ నారాయణగౌడ్, గడ్డం యాదయ్యలు ప్రారంభించారు. గోవింద నామాలతో బండ్ల ప్రదర్శన సాగింది. పట్టణంలోని శ్రీఅంజనేయస్వామి ఆలయంచుట్టు ప్రదక్షణలు నిర్వహించిన అనంతరం కిలోమీటర్ దూరాన ఉన్న మునిరంగస్వామిఅలయం చుట్టూ గోవింద నామాలతో భక్తులు ఎద్దుల బండ్లతో పాటు ట్రాక్టర్లు, లారీలనుఅందంగా మామిడి తోరణాలు, రంగు రంగులఅలంకరణలతో ప్రదర్శన నిర్వహించారు . జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గ కుండా మున్సిపల్ చైర్మన్‌బస్వరాజ్‌గౌడ్ ఆదేశాల మేరకు స్థానిక కౌన్సిలర్‌నాగమ్మతోపాటు మున్సిపల్ సిబ్బంధి, ఆలయ భక్త కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

వరి ధాన్యం అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి కెవిజయ రాములు
- సీపీఐ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతి

అదనపు కలెక్టర్‌కు వినతి పత్రంను అందచేసిన సీపీఐ నాయకులు

వనపర్తి ప్రతినిధి, మార్చి2, ప్రభాతవార్త: జిల్లాలో రైస్ మిల్లులకు కేటాయించిన సీఎంఆర్ వరి ధాన్యం అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కెవిజయ్ రాములు డిమాండ్ చేశారు. శనివారం వరి ధాన్యం అక్రమాలపై వనపర్తి అంబేద్కర్ అక్రమాలకు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి నేతలు మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం సేకరించి, బియ్యం తయారు చేసి ఇవ్వాలని మిల్లులకు సివిల్ సప్లైశాఖ ధాన్యం అప్పగించిందని, బియ్యం పెట్టాల్సిన గడువు ఎప్పుడో ముగిసిన ఇప్పటికీ పెట్టలేద న్నారు. జనవరి 31వ తేదీ వరకు బియ్యం పెట్టాలని రైస్ మిల్లర్లను ఆదేశించినా బేఖాతారు చేశారన్నారు. దీంతో జిల్లా కలెక్టర్ మళ్లీ ఫిబ్రవరి 20వ తేదీకి గడువు పొడిగించారని, అయినా పూర్తిస్థాయిలో బియ్యం పెట్టలేదన్నారు. కొందరు మిల్లర్లు ప్రభుత్వ ధాన్యం బియ్యం చేసి వ్యాపారం చేయటమే కారణమని ఆరోపించారు. ఇటీవల చిన్నంబావి మం డలం పెద్ద దగడలో వనపర్తి మండలం నాచపల్లికి చెందిన ఒక మిల్లర్ లక్ష 15 వేల బస్తాలు నిలువ చేశారన్నారు. పెద్దకొత్తపల్లి మండలానికి చెందిన హమాలీల ద్వారా రాత్రిపూట పెద్ద దగడలోని గోదాం నుంచి ధాన్యం తీసుకు వెళుతుండగా పట్టుకున్నారన్నారు. ఇందులో 13 మంది పై కేసులు పెట్టి కొందరిని అరెస్టు చేశారని, అక్రమాలకు ఇదొక ఉదాహరణగా పేర్కొన్నారు. ప్రభుత్వం మిల్లులకు కేటాయించిన ధాన్యం, ఇప్పటివరకు వారు పెట్టిన బియ్యం, మిల్లులో ఉన్న ధాన్యం స్టాక్ లెక్కలను పరిశీలించి, మిల్లర్లను వారికి అండగా నిలుస్తున్న వారి పై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని కోరారు. జిల్లాకలెక్టర్ స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. పి. కళావతమ్మ, శ్రీహరి, గోపాలకృష్ణ, రాబర్ట్, రమేష్, రాజనగరం కృష్ణయ్య, నరేష్, కుతుబ్, చంద్రశేఖర్, మహేష్, బాలకృష్ణ, కురువ రాముడు తదితరులు పాల్గొన్నారు.

మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విద్యా కుసుమం

-మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వసంతం నరేందర్

మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వసంతం నరేందర్

కల్వకుర్తి, మార్చి 2 ప్రభాతవార్త: చదువుకు పేదరికం, ఆర్థిక కష్టాలు ఇతర సమస్యలు అడ్డురావని, లక్ష్యంతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చునని నిరూపించాడు ఆ విద్యా కుసుమం. పట్టుదల, నిరంతర శ్రమ, మొక్కవొని దీక్ష ఉంటే ఏదైన సాధించవచ్చునని నిరూపించాడు కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన వసంతం నరేందర్. ఇటీవల వెలువడిన గురుకుల నియామక ఫలితాల్లో టీజీటీ, పీజీటీ, లెక్చరర్ ఉద్యోగాల్ని సాధించారు. ఒకే సారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో పలువురు గ్రామస్తులు నరేందర్‌ను అభినందించారు. గ్రామానికి చెందిన వసంత ఎట్టయ్య కుమారుడు నరేందర్ ప్రాథమిక విద్య, ఉన్నత పాఠశాల విద్యను గ్రామంలోనే పూర్తి చేశాడు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో ఆంగ్లంలో పీజీ పూర్తి చేశాడు. నరేందర్ ఉస్మానియా యూనివర్సిటీలో ఆంగ్లంలో పీహెచ్‌డీ చేస్తున్నారు. చిన్నప్పటి నుంచి విద్యలో చురుకుగా ఉండే నరేందర్ ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో చదివి ఒకే సారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. దీంతో నరేందర్‌ను తల్లి దండ్రులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

కల్వకుర్తి, మార్చి 02 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం 10వ తరగతి విద్యార్థులకు సత్య సేవా సమితి సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్ష ప్యాడ్ల కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హాజరై విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న సత్య సేవా సమితి సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి సభ్యులు మాధవరెడ్డి, శంకరయ్య, శ్రీనివాస్‌రెడ్డి, స్వరూప, గిరిజ, అనిత, పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో యువత ముందుండాలి

బిజినేపల్లి, మార్చి2 ప్రభాతవార్త: సామాజిక సేవలో యువత ముందుండాలని భక్తి మార్గంలో నడవడంతో పాటు సేవా తత్పరత కలిగి ఉండాలని ఎస్సై నాగశేఖర్‌రెడ్డి చెప్పారు. మండల కేంద్రంలో శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం మహాక్షేత్రానికి కాలినడకన, వాహనాలలో వెళ్తున్న శివస్వాములకు, శివ భక్తులకు, లట్టుపల్లి యువతచే ఏర్పాటు చేసిన శిబిరంలో స్వాములకు పండ్లు, అల్పాహారం అందిస్తూ పంపిణీ కార్యక్రమాన్ని ఎస్సై ప్రారంభించారు. ఎస్సై మాట్లాడుతూ యువత శివస్వాములకు సేవలు చేయడం అభినందనీయమన్నారు. కాలినడకన వెళ్లేభక్తులకు సేవచేయడం పుణ్యఫలితం దక్కుతుందన్నారు. సామాజిక సేవాకార్యక్రమంలో యువతహితోధికంగా పాల్గొనాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నరెందర్‌రెడ్డి, యుగందర్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, శ్రీశైలం, నరేష్, ఉపేందర్‌రెడ్డి, యువత సభ్యులు పాల్గొన్నారు.

శివపాదచారులకు అన్నప్రసాద పంపిణీ

బిజినేపల్లి, మార్చి 02 ప్రభాతవార్త: శ్రీశైల క్షేత్రానికి పాదయాత్రగా వెళ్తున్న శివస్వాములకు మంగనూరు ప్రధాన రోడ్డుపై హనుమాన్ ఆలయం వద్ద యువత ఆధ్వర్యంలో శనివారం శివస్వాములకు, శివ భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. మంగనూరు యువత సభ్యులు పిట్టల భీమయ్య మాట్లాడుతూ శ్రీశైల క్షేత్రానికి సమీపంలో గల నాగర్‌కర్నూల్ జిల్లా, ఈప్రాంతం నుండి కాలినడకన వెళ్తున్న శివ స్వాములకు, శివ భక్తులకు సేవలు చేయడం ఎంతో పుణ్యఫలితమని అన్నారు. అనంతరం స్వాములకు బిస్లరీ మినరల్ నీటి బాటిళ్లను అందజేశారు. ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరం ద్వారా సిబ్బందిచే ప్రథమ చికిత్స సేవలందించి మందులు అందజేశారు. కార్యక్రమంలో మంగనూరు యువత కురుమూర్తి, పుట్ట బాలరాజ్, భీమయ్య, అశోక్, యాదయ్య, తరుమల్, మావిళ్ళరవి, పాండు, శేఖర్, నారాయణ, శివస్వాములు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

ఉప్పునుంతల, మార్చి 02 ప్రభాతవార్త: మండలంలోని లక్ష్మాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో 25 మంది విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించారు. మండల విద్యాధికారిణిగా రేఖ, హెచ్ఎంగా కీర్తన, పిఇటిలుగా శివకుమార్, యశ్వంత్‌లతో పాటు మరో 23 మంది విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించా రు. విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరిం చడంతో కాంప్లెక్స్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి వారిని ప్రత్యే కంగాఅభినందించారు. కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం బల్మూర్ బసవయ్య, ఉపాధ్యాయులు రజిత, బుచ్చయ్య, రాజు పాల్గొన్నారు.

పెద్దాపూర్‌లో: పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగావివరించి విద్యార్థులకు బోధనందించారు. విద్యార్థులు జరుపుకుంటున్న స్వయం పరిపాలన కార్యక్రమంలో పలువురు పాల్గొని వారిని అభినందించారు. కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం శంకర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా అధికారులు

ఆరోగ్య శిబిరాన్ని సందర్శించిన డా. ఎం. వెంకటదాస్

బిజినేపల్లి, మార్చి02 ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైలం క్షేత్రానికి కాలినడకన వెళ్తున్న శివస్వాములకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేకంగా ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి, ఆరోగ్య చికిత్సలు అందిస్తున్నట్లు జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. ఎం. వెంకట్‌దాస్ తెలిపారు శనివారం మంగనూరు అభయ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం వద్ద ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. శివస్వాములనుఆరోగ్యం నిమిత్తం పరక్షించి అవసరమైన మందులు, చికిత్స, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో బస్టాండ్ మలేరియా అధికారి ఆర్. శ్రీనివాసులు, నరసింహ, ఆరోగ్య కార్యకర్త టి. యాదగిరి, మంగనూరు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మారుమోగిన ఆత్మకూర్

ఆత్మకూర్ మార్చి2 ప్రభాతవార్త: తాలూకా కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో శనివారం రోజు శివ భక్తుల సందడి మూలంగా శివనామస్మరణతో పట్టణం నలుమూలల మార్మోగింది. గడిచిన 40 రోజులుగా శివమాలలు ధరించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిన శివస్వాములకు శనివారం రోజు ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని గత అర్ధరాత్రి నుంచి ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రోజు ఇరుముడి అందుకున్న శివ స్వాములు పాదయాత్ర ద్వారా మహాశివరాత్రి రోజు శ్రీశైలంలోని మల్లికార్జున్ బ్రమరాంబిక స్వామి వార్లను కాలినడకన పాదయాత్ర నిర్వహిస్తూ దర్శనం చేసుకుంటారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న శివస్వాములకు పట్టణంలోని ప్రముఖులుహజరై ఒడిబియ్యం ధరింపచేసి స్వాముల నుండి ఆశీర్వచనాలు పొందారు. ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న శివస్వాములతో పాటుగా పట్టణంలోని పలువురికి మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

కెటిదొడ్డి, మార్చి 02 ప్రభాతవార్త: మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో శ్రీ రాఘవేంద్ర యుపి పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు బాధ్యతలు నిర్వహించారు. కలెక్టర్‌గా జయశంకర్, డీఈఓగా వీరేష్, ఎంఈఓ తిరుమలేష్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులుగా దేవేంద్ర విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాఘవేంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి సంవత్సరం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలోవెంకటేష్, అంజలి, స్వర్ణలత, భారతి, నవిత, ప్రత్యూష, పావని, ప్రేమలత, శ్రీదేవి పాల్గొన్నారు.

మైనార్టీ హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

ఆత్మకూరు మార్చి2 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీల హక్కుల సాధన కోసం నూతనంగా ఏర్పడినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మైనార్టీ హక్కుల పరిరక్షణ కోసం కట్టుబడి ఉటుందని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేశ్ మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజు యాదవ్ సీనియర్ నాయకులు రహమతుల్లా తదితరులు వెల్లడించారు. శనివారం రోజు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ అతిథీ గృహంలో జరిగిన మైనార్టీ నూతన కమిటీల ఎన్నికలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా దేశవ్యాప్తంగా మైనార్టీలపై దాడులు పెరుగుతున్నాయని మైనార్టీలను కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని వారు విజ్ఞప్తి చేశారు. ఆత్మకూర్ మండల మైనార్టీ అధ్యక్షులుగా చోటా హుస్సేన్ పట్టణ అధ్యక్షులుగా ఎండి జబ్బార్ ఆత్మకూర్ పట్టణ యువజన మైనార్టీ అధ్

మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

స్వర్గీయ దుద్దిల్లా శ్రీపాదారావుకు నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల్ ప్రతినిధి మార్చి2 ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయదుద్దిళ్ల శ్రీపాదరావుఉ జయంతి ఉత్స వ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ పాల్గొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా వారి జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఓ వీరబద్రప్ప, జెడ్పిసిఈఓ కాంతమ్మ, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

మహ్మదాబాద్,మార్చి 02 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఏటిఆర్ ఉన్నత పాఠశాల 2023,24 అకాడమిక్ ఇయర్ 9వ బ్యాచ్ పదవ తరగతి వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కెం జనార్ధన్ పాల్గొని విద్యార్థులకు చక్కని సందేశాన్ని ఇచ్చారు. విద్యార్థులు చెడు అలవాట్లకు లోను కాకుండా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా చక్కని క్రమశిక్షణనూ అలవర్చుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు తేవాలని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, వాగ్దేవి కాలేజీ కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతిలో పది పాయింట్లు సాధించే విద్యార్థులకు చెరో పదివేల రూపాయలు తిరుపతి వెళ్లి రావడానికి ఫ్లయిట్ టికెట్ ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రైవేట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్, టౌన్ ప్రెసిడెంట్ మాధవి, ట్రస్మాసభ్యులు రాములు,మల్లికార్జున్, హరినాథ్‌గౌడ్, సురెందర్‌గౌడ్, మోనచంద్, శ్రీనివాసులు,అథాహర్, అంబాజీ,మీనాక్షి, వాగ్దేవి శివకుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో మెరిసిన నెల్లికొండి యువకుడు

చిన్నచింతకుంట,మార్చి2 ప్రభాతవార్త : మండలంలోని నెల్లికొండి గ్రామానికి చెందిన రఘునాథ్‌రెడ్డి అనే యువకుడు గురుకు టిజిటి ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించాడు. ఇతని తండ్రి శేఖర్‌రెడ్డి గ్రామంలోని వ్యవసాయ కూలీగా పని చేస్తూ కుమారుడిని చదివించారు. గురుకుల టిజిటి (సాంఘిక శాస్త్రం)లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ సాధించి ఉద్యోగాన్ని సాధించడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. కష్టపడి చదివినందుకు ప్రభుత్వ ఉద్యోగం రావడం జరిగింది రఘునాథరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన యువకుడు రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

పశువైద్య శిబిరంలో పశువులకు టీకాలు

వెల్టూరులో పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి డా.నరేందర్

ఉప్పునుంతల,మార్చి02 ప్రభాతవార్త : పశు సంవర్ధకశాఖ వారి ఆధ్వర్యంలో మండలంలో గాలికుంటు వ్యాధి నివారణ శిబిరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రెండోరోజు శనివారం ఉప్పునుంతల పశువైద్య శాఖ వారి ఆధ్వర్యంలో మండలంలోని వెల్టూరు గ్రామంలో నిర్వహించారు. ఈ శిబిరంలో 216 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి డా.నరేందర్ తెలిపారు. ఈ శిబిరంలో పశువైద్యాధికారి డా. నరేందర్‌తో పాటు సిబ్బంది కమల, బాలకోటి, చెన్నయ్య, హబీబ్, రైతులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి

ఉప్పునుంతల,మార్చి 02 ప్రభాతవార్త: నేడు ఆదివారం మండలంలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మండలంలో 5 సంవత్సరాలోపు గల పిల్లలు 2942 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని వైద్య సిబ్బందికి వైద్యాధికారి బిక్కులాల్ తెలిపారు. మిగిలిన వారికి సోమవారం, మంగళవారం ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయాలని సూచించారు.వైద్యాధికారి డా.బిక్కులాల్, క్లస్టర్ సిహెచ్ అశోక్‌ప్రసాద్,శ్రీను, హెచ్ఈఓ మధునాయక్, సూపర్‌వైజర్ ప్రభావతి, ఫార్మాసిస్టు శ్రీనివాసులు, పల్లెడాక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు రమేష్‌గౌడ్, శుభాకర్, నిర్మల,జగదీష్,శ్రీనివాస్,ఏఎన్ఎం ఉమాదేవి పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

చిన్నచింతకుంట,మార్చి 02 ప్రభాతవార్త: మండలంలోని లాల్‌కోట చౌరస్తా సమీపంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తరగతి గదుల్లో పాఠ్యాంశాలను చక్కగా బోధించారు. కలెక్టర్‌గా విష్ణువర్ధన్, డిఇఓగా నవ్య, ఎంఈఓగా నరసింహతో పాటు 30 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.చక్కటి బోధనఅందించిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయబహుమతులనుఅందజేశారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాధిక, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వెల్దండ కాంగ్రెస్ నేతలు

వెల్దండ, మార్చి02 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవం త్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో వెల్దండ మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు వావిళ్ల సంజీవ్‌కుమార్‌యాదవ్, జక్కుల చిన్న జంగయ్య యాదవ్, అలీలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి పుష్ప గుచ్చం అందిం చారు. కల్వకుర్తి నియోజకవర్గంతో పాటు వెల్దండ అభివృద్ధిపై దృష్టి సారించి అభివృద్ధి పర్చాలని కోరారు.

విద్యాలయంలో సరస్వతి దేవీ విగ్రహం పతిష్టించడం శుభపరిణామం

◆వాసవీక్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు ఆర్. రవిచంద్రన్

కల్వకుర్తి, మార్చి 02 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో కల్వకుర్తి వాసవీక్లబ్ కేసీజీఎఫ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో రూ.2.50లక్షలతో చదువుల తల్లి సరస్వతి దేవీ విగ్రహా ప్రతిష్ట ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సరస్వతి దేవీ విగ్రహానికి వాసవీక్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు ఆర్. రవిచంద్రన్, జిల్లా గవర్నర్ బిల్లకంటి జగదీష్‌గుప్తలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వారికి ఆశీర్వాదాలు అందించి క్లబ్ ఆధ్వర్యంలో సన్మానకార్యక్రమాలు చేపట్టారు.ఈసందర్భంగా ఆర్.రవిచంద్రన్ మాట్లాడుతూ విద్యాలయంలో సరస్వతిదేవీ విగ్రహాన్ని వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్టించడం మంచి శుభపరి ణామమన్నారు. వాసవీక్లబ్ సేవా రంగాల్లో అగ్రగామీగా నిలిచిందన్నారు. ముఖ్యంగా విద్య కోసం విద్యాసంకల్పం ద్వారా పేద విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాలల్లో,కళాశాలల్లో విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంతర్జాతీయ వావీసక్లబ్ ఉపాధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, అదనపు కోశాధికారి కల్వహరికృష్ణ, జిల్లా క్యాబినెట్ ప్రధాన కార్యదర్శి విశ్వనాథం శ్రీని వాస్, కల్వమనోహర్, చిగుళ్లపల్లి శ్రీధర్, కొండూర్ కృష్ణయ్య, వాస వీక్లబ్ అధ్యక్షులు చిదిరె

విగ్రహావిష్కరణలో పాల్గొన్న వాసవీక్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు ఆర్. రవిచంద్రన్ మరియు నేతలు

శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,కోశాధికారి దుగ్గి అశోక్, వనితాక్లబ్ అధ్యక్షురాలు చిదిరె శ్రీలక్ష్మి, ప్రధాన కార్యదర్శి లక్ష్మి, కోశాధికారిధనలక్ష్మి, రీజియన్ చైర్మన్ సత్య నారాయణ,జిల్లా నాయకులు శంకర్, శిశు మందిర్ కమిటీసభ్యులు లక్ష్మారెడి , మురళిధర్‌రెడ్డి, శ్రీధర్,దాచేపల్లి రమేష్,నరసింహ గుప్త, రామనాథం,పరమేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహ న్ తదితరులు ఉన్నారు.

సుఖ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

◆జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.క్రిష్ణ

మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 2 ప్రభాతవార్త: గ్రామాలు, పట్టణాలలో నివసిస్తున్న యువత ఎయిడ్స్, సుఖ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. కె.కృష్ణఅన్నారు. శనివారం ప్రపంచ వ్యాప్తంగా ఎయిడ్స్ మహమ్మారి అనే వ్యాధి అనేక రకాలుగా రూపాంతరం చెంది ఎంతోమంది ప్రాణాలతో చెలగాటమాడుతుంది. దీనిపై యువతకు గ్రామాలలో నివసించే ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎయిడ్స్‌పై అవగాహన సదస్సులు తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ విద్యార్థులకు ఎయిడ్స్‌పై సుఖ వ్యాధులపై ఒక్కరోజు పూర్తిస్థాయి ట్రైనింగ్ నెహ్రూ యువక కేంద్ర సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు ఎయిడ్స్ మహమ్మారిపై సదస్సులు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేసి ఎయిడ్స్ మహమ్మారి బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. ఎయిడ్స్ వ్యాధి బారిన పడిన వారికి సమాజంలో చిన్నచూపు చూడకుండా వారికి మనోధైర్యం కల్పిస్తూ నివారణ మార్గాలని తెలియజేయడం మనబాధ్యత అని తెలిపారు.

వంద మంది యువతీ యువకులకు సుఖ వ్యాధులు అనే అంశంపై ఒక రోజు ఓరియంటేషన్, ట్రైనింగ్ నిర్వహించ బడింది. కార్యక్రమానికి జిల్లా డిఎంహెచ్ఓ డా. జరీనాబేగం, నెహ్రూ యువకేంద్రం జిల్లా యువజన అధికారి వి.కోటనాయక్ ఎయిడ్స్ కంట్రోల్ బోర్డు జిల్లా కోఆర్డినేటర్ శ్రీశైలం, సాయికుమార్, రాజేందర్‌గౌడ్, అనిల్ కుమార్‌గౌడ్, ఎన్‌వైకె వాలంటీర్లు పాల్గొన్నారు.

శ్రీశైలానికి ఇరుముడితో శివస్వాములు

కాలినడకన బయలుదేరిన శివస్వాములు

చిన్నంబావి,మార్చి 02 ప్రభాతవార్త: మండల పరిధిలోని బెక్కెం, గూడెం, మియాపూర్, గ్రామాల నుండి వందలాది మంది శివస్వాములు శివరాత్రి సందర్భంగా శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకునేందుకు కాలినడకన బయలుదేరారు. వివిధ గ్రామాలలో గురుస్వాములు ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించి మేళతాళాలతో భాజా భజంత్రీలతో గ్రామస్తుల భజన కార్యక్రమాల మధ్య శివాలయంలో అభిషేకం నిర్వహించి ఇరుముడిధరించి కాలినడకన శివనామ స్మరణతో మార్మోగించి బయలుదేరారు. బెక్కెంలో గోవిందు భారత్‌రెడ్డి దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఊరేగింపుగా గ్రామ వాడలో పాటలు పాడుతూ భక్తులు శివస్వాములకు ఘనంగా వీడ్కోలు పలికారు. అలాగే మియాపూర్, గూడెం, పెద్దదగడ గ్రామాలలో సైతం శివభక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలం తరలివెళ్లారు. గూడెంలో మండల జడ్పీటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ, ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని శివదీక్ష స్వీకరించి పూజ నిర్వహించారు. శివస్వాములు శివరాత్రి నాటికి తమ పాదయాత్ర ద్వారా శ్రీశైల పుణ్య క్షేత్రానికి చేరుకొనిఆ స్వామికి ఇరుముడి సమర్పిస్తామని శివస్వాములు తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల శివస్వాములు, గురుస్వాములు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

శనైశ్చరస్వామికి తిల,తైల అభిషేక పూజలు

బిజినేపల్లి,మార్చి2 ప్రభాతవార్త: శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వరస్వామికి నంది వడ్డెమాన్ గ్రామంలో మాఘమాసం శనివారం బహుళ సప్తమి ప్రత్యేకంగా తిల అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ మాఘ మాసంలో శనేశ్వరస్వామికి, పరమ శివునికి పూజలు చేయడం విశేష పుణ్య ఫలితం అన్నారు. మాఘమాసంలో శనివారం, భక్తుల జన్మరిత్యా, గోచార రిత్యా అర్ధాష్టమ శని, అష్టమశని, ఏలినాటి శని గ్రహదోషాలుతొలగుటకు, శనిగ్రహశాంతి కొరకు శనేశ్వర స్వామిని నువ్వుల నూనె,జిల్లెడుపూలు, జమ్మి ఆకులతో ఈ రోజు పూజించాలని అన్నారు. బ్రహ్మసూత్రంగలపరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు, అష్టోత్తరఅర్చనలు, పూజలుచేశారు. శివస్వాములు పరమ శివుని పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాల రావు, గ్రామఆలయ కమిటి సభ్యులువీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులుగవ్వమఠంశాంతికుమార్, ఉమామహేశ్వర్, జయంత్, సాయి, సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

కల్వకుర్తిరూరల్, మార్చి02 ప్రభాతవార్త: విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకతను పెంపొందించేందుకు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించామని హెచ్ఎం విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి మండలంలోని ఎల్లికల్ గ్రామంలోని ప్రాథమిక పాంశాలలో స్వపరిపాలన దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. స్వపరిపాలనలో భాగంగా హెచ్ఎంగా చిత్ర, ఎంఈఓగా లక్ష్మిప్రసన్న, డీఈఓగా రోహిత్, కలెక్టర్‌గా అచల్‌తో పాటు మరికొంత మంది విద్యా ర్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు బోధన చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ మాజీ చైర్మన్ శ్రీశైలం, బ్రహ్మం తదితరులు ఉన్నారు.

విద్యార్థులైన ఉపాధ్యాయులతో పాఠశాల ఉపాధ్యాయ బృందం

పోలీయో చుక్కల కార్యక్రమంపై అవగాహన ర్యాలీ

కల్వకుర్తి, మార్చి 02 ప్రభాతవార్త: కల్వకుర్తి క్లస్టర్, తోటపల్లి ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో మండలంలోని మార్చాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే శనివారం పోలియో చుక్కల కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ సిబ్బంది, తోటపల్లి ఆరోగ్య కేంద్ర సూపర్‌వైజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలన్నారు. ఆదివారం అన్ని గ్రామ,పట్టణంలో ప్రధాన కూడళ్లలో ఆరోగ్య కేంద్రాల్లో పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు. పోలియో కార్యక్రమానికి అందరు స్వచ్ఛందంగా సహకరించాలన్నారు. కార్యక్రమంలో నటరాజ్, సీహెచ్ఓ శ్రీనివాసులు, సూపర్‌వైజర్లు శ్రీనివాసులు, యశోధ, మంగమ్మ, ఎఎన్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు సిద్ధమైన

జోగులంబ ఆలయం

విద్యుత్ దీపాలతో అలంకరించిన ముఖద్వారం

అలంపూర్ మార్చి 2 ప్రభాతవార్త: ఐదవశక్తి పీఠము దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీశైలం పశ్చిమ ద్వారమైన అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వరా స్వామి ఆలయాలు మహాశివరాత్రి మహోత్సవములు మహా కుంభాభిషేకం ఉత్సవాలకు సిద్ధమైంది. ఆలయాల దర్శనానికి తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రల నుంచి భక్తులు అధికసంఖ్యలో వస్తుంటారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి పురస్కరించుకుని ఆలయాలను ఆలయ అధికారులు రంగురంగులతో సుందరంగా ముస్తాబు చేశారు. జాతీయ రహదారిపై ఉండవల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో ఆలయాలకు వెళ్లే ప్రధాన ముఖ ద్వారాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు. భక్తి ఉట్టిపడేలా ఆర్చీని శివపార్వతుల ప్రతిమలను అందమైన పెయింటింగ్‌వేసి ఆలయ అధికారులు విద్యుత్ దీపాలతో అలంకరించారు. రాత్రి వేళల్లో చూపరులను ఎంతగానో ఆకట్టుకునేలా రూపుదిద్దారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

పానుగల్ మార్చి2 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలతో పాటు వెంగళయిపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా యామిని ఎంఈఓ గా భరత్‌తో పాటు 21 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా సాయి తేజ తో పాటు 9 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్ యాదవ్, అలివేలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేవల్లి మార్చి 2 ప్రభాతవార్త : మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శనివారం ప్రాథమిక పాఠశాల గొల్లపల్లి యందుస్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.హెడ్మాస్టర్‌గా చరణ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా శివ,విష్ణు,దివ్య,అనూష,మధురిమ నందిని వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విధ్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఉపాధ్యాయులు గోపాల్,వెంకటమ్మ, శేఖర్‌రావు పాల్గొన్నారు.

రామన్ పాడు పైప్ లైన్ లీకేజీ!

వనపర్తి టౌన్,మార్చి 2,ప్రభాతవార్త: రాజపేట సమీపంలో వనపర్తికి వచ్చే దారిలో మంచినీటి రామన్ పాడు పైప్‌లైన్ పగిలినది అక్కడ పొలాలలో రైతులని అడగగా గత 20 రోజుల కిందట పగిలింది అని చెప్పారు.ఆ యొక్క నీళ్లు రోడ్డు వెంట పోవుచున్నవి మరి మొదలే ఎండా కాలం పీర్లగుట్ట ప్రాంతంలో కానీ టీచర్స్ కాలనీ ప్రాంతంలో వనపర్తి పట్టణంలో నీళ్లకు చాలా ఇబ్బంది ఉంటుంది.మొదటి ఎండాకాలము ఈ పరిస్థితులలో ఈ యొక్క పైప్ లైన్ నీళ్లు ఈ విధంగా పోవచ్చునని అంటే ప్రజలకు ఎంత ఇబ్బందిగా ఉంటుందో చూడండి కనుక అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఈ యొక్క పగిలిపోయిన పైప్లైన్ రిపేర్,చేసి ప్రజలకు మంచినీళ్లు ఇయ్యాలని,కోరుచున్నాము.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

వెల్దండ, మార్చి 02 ప్రభాతవార్త: పల్స్ పోలియో కార్యక్రమాన్ని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో విజయవంతం చేద్దామని డాక్టర్ స్వరూప అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని, భారత దేశం పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దుదామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది లక్ష్మణ్, అంగన్‌వాడీ ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

భూత్పూర్,మార్చి 2,ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా ఆదివారం చిన్నారి బాలలకు నిర్వహించే పల్స్ పోలియో చుక్కలపై విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం భూత్పూర్ మండల ప్రాథమికఆరోగ్య కేంద్రం అధికారులు,సిబ్బంది,ఎఎన్ఎం,ఆశవర్కర్లు భారీఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్ నేతృత్వంలోస్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి భూత్పూర్ చౌరస్తా వరకు పీహెచ్‌సీ ఎఎన్ఎం,హెల్త్ అసిస్టెంట్లు,సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది ర్యాలీనిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ అయూబ్, సూపర్‌వైజర్లు సుధాకర్,యాదమ్మ,స్టాఫ్‌నర్స్‌స్వాతితో పాటు హెల్త్ అసిస్టెంట్లుప్రమోద్‌కుమార్,శ్రీనివాసులుఇతరసిబ్బంది పాల్గొన్నారు.

పల్స్‌పోలియో ఏర్పాట్లను పరిశీలించిన డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి: భూత్పూర్‌పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లోఆదివారం నిర్వహించేపల్స్ పోలియో ఏర్పాట్ల రికార్డుషీట్లను శనివారం జిల్లా డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓడాక్టర్‌శ్రీధర్‌రెడ్డి పీహెచ్‌సీలో పరిశీలించారు.వైద్యులు, సిబ్బంది,సూపర్‌వైజర్లు,హెల్త్ అసిస్టెంట్లుపల్స్ పోలియా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు,సిబ్బందిని ఆదేశించారు.

శివ స్వాముల ఇరుముడి కార్యక్రమం

వీపనగండ్ల, మార్చి 2,ప్రభాతవార్త: వీపనగండ్ల మండలం కల్వరల గ్రామంలోని శివ స్వాముల ఆహ్వానం మేరకు శివాలయంలో నిర్వహి స్తున్న పూజా కార్యక్రమానికి డాక్టర్ పగిడాల శ్రీనివాస్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ సీనియర్ నాయకులు పాల్గొని శివస్వాముల ఇరుముడి కార్యక్రమానికి హాజరై అన్న ప్రసాదములు స్వీకరించారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి దివ్య ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని ప్రార్థించినారు ఈ కార్యక్రమంలో కల్వరాల గ్రామ శివస్వా ముల ఆధ్వర్యంలో డాక్టర్ పగిడాల శ్రీనివాస్‌కు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు తాళ్లకృష్ణ ఎద్దులస్వాములు శ్రీనివాసులు మల్లేష్ యాదవ్ గ్రామంలోని శివస్వా ముల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొత్తమొల్గరలో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

భూత్పూర్,మార్చి2,ప్రభాతవార్త: భూత్పూర్ మండలంలోని కొత్తమొల్గర గ్రామానికి చెందిన పస్తం రాములు(30) అనే బుడిగ జంగం కులస్థుడు శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేనిది చూసి చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెందినట్లు భూత్పూర్ పోలీస్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.రాములు ఘన్‌పూర్‌కు చెందిన అనితతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు మగపిల్లలు.అయితే రాములు-అనిత తరచూ గొడవ పడుతు ఉండేవారని,మూడ్రోజుల క్రితం అనిత తన ఇద్దరు పిల్లలను తీసుకునితన పుట్టింటికి వెళ్లగా మనస్థాపానికిగురైన రాములు ఇంట్లో ఎవరూ లేనిది చూసి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై తెలిపారు.మృతుడి తండ్రిపస్తందేవన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తుజరుపుతున్నట్లుఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

పల్స్ పోలియో అవగాహన ర్యాలీ

పాన్‌గల్ మార్చి 2 ప్రభాతవార్త: పాన్‌గల్ మండల కేంద్రంలో పల్స్ పోలియోపై శనివారం కస్తురిబా గాంధీ విద్యాలయం విద్యార్థినిలచే మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య వి

సీఎంను కలిసిన మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి2, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఒబేదుల్లా కొత్వాల్‌ను ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. ఈమేరకు శనివారం హైదరాబాద్‌లోని సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి తనకు కార్పొరేషన చైర్మన్ పదవీ కేటాయించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. సీఎంను కలిసిన వారిలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్‌బిన్, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ఉన్నారు.

పరీక్షలను బాధ్యతతో రాయాలి

చిన్నచింతకుంట,మార్చి 02 ప్రభాతవార్త: పది పరీక్షల్లో భయంతో కాకుండా బాధ్యతతో రాయాలని జిల్లా విద్యాధికారి రవిందర్ అన్నారు. శనివారం మండలంలోని బండర్‌పల్లి గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలను డిఇఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. 10 విద్యార్థులు రాస్తున్న ప్రీ ఫైనల్ పరీక్షలను ఆయన పరిశీలించారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకొని పది పరీక్షలను రాయాలని ఆయన సూచించారు. పది పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం రోటరీ క్లబ్ హైదరాబాద్ వారు విద్యార్థినిలకు 15 సైకిళ్లను అందజేశారు. బాలికల విద్యాభివృద్ధికి రోటరీక్లబ్ ఎంతో కృషి చేస్తుందన్నారు. బస్సు సౌకర్యం లేని గ్రామాల నుంచి విద్యార్థులు చదువుకునేందుకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని దీని దృష్టిలో ఉంచుకొని రోటరీ క్లబ్‌వారు రాకొండ గ్రామానికి చెందిన 15 మంది విద్యార్థినిలకు సైకిళ్లు అందజేయడం అభినందనీయమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, హెచ్ఎం మురళీకృష్ణ, రోటరీ క్లబ్ జిల్లా ఛైర్మన్ సురేన్ పోరూరి పాల్గొన్నారు.

గురుకుల టిజిటీకి సదగోడు వాసిని ఎంపిక

ఉప్పునుంతల,మార్చి 02 ప్రభాతవార్త: గురుకుల నియామకాలతో టీజిటీ ఉద్యోగానికి ఎంపికైన కస్తూరి కల్పన తెలంగాణ పశుగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన గురుకుల నియామకాలలో ఉప్పునుంతల మండలంలోని జప్తి సదగోడు గ్రామానికి చెందిన కస్తూరి కల్పన టిజిటీ ఉద్యోగంలో ప్రతిభ కనబరిచి ఉద్యోగానికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. దీంతో గ్రామపెద్దలు, కస్తూరి శ్రీహరి కుటుంబ సభ్యులను, గ్రామ యువకులు ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ఉద్యోగాల కోసం పరితపించేవారు ఖచ్చితంగా ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి పరితపించి పట్టుదలతో అనుకున్న ఉద్యోగాన్ని సాధించాలని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

లింగాల,మార్చి 02 ప్రభాతవార్త : మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. మార్చి 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు మహిళా దినోత్సవాలను జరుపుకుంటారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి తెలిపారు. మహిళల ప్రాముఖ్యత గురించివివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యమ్మ, ఆర్.గిరిజ,ఎయుడి జెండర్‌స్పెషలిస్ట్‌సునిత,అంగన్‌వాడిటీచర్లు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడి

అడ్డాకుల,మార్చి 02 ప్రభాతవార్త : అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన ఓ పత్రిక విలేఖరిపై అంగన్‌వాడిపై వార్తలు రాస్తారా అంటూ దారిలో కాపు కాచి దాడిచేసి, గాయపరిచిన ఘటనలో శనివారం కేసు నమోదైంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన డిఆర్‌డిఎలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి ఎంపి ఆనందం భార్య అదే కాలనీకి చెందిన మూడో నంబర్ అంగన్‌వాడి టీచర్‌గా విధులు నిర్వహిస్తుంది. ఫిబ్రవరి నెలలో ఓ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి బర్త్‌డే వేడుకలను టీచర్ పారిజాత అంగన్‌వాడి సెంటర్‌లో నిర్వహించి సెంటర్‌లోని పిల్లలకు హాజరైన కార్యకర్తలకు కేక్ కటిచేసి సెలబ్రేట్ చేసుకుంది. ఈ విషయం ప్రచురించినందుకు ఆమె భర్త ప్రభుత్వ ఉద్యోగి ఎంపి ఆనందం ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడు ప్రసాద్‌పై శుక్రవారం రాత్రి 8 గం.లకు ఇంటికి వస్తున్న క్రమంలో దారికాచి బైక్‌ను అడ్డగించి దాడిచేసి గాయపరిచారు. ఈ విషయమై కేసు నమోదైనట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత : కేసు నమోదు

చిన్నచింతకుంట,మార్చి 02 ప్రభాతవార్త : ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు శనివారం ఎస్సై ఆర్. శేఖర్ తెలిపారు. మండల పరిధిలోని గోప్యనాయక్ తండాకు చెందిన శేఖర్‌నాయక్, మన్నెవాగునుంచి పల్లమర్రి గ్రామానికి చెందిన తెలుగు జనార్ధన్, అలియాస్ రాజు సమీపంలో ఊకచెట్టు వాగునుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విద్యుత్ షాక్‌తో గుడిసె దగ్ధం

లింగాల,మార్చి 02 ప్రభాతవార్త : విద్యుత్ షాక్‌తో గుడిసె దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని కోమటికుంట గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తోకల శ్రీను అనే వ్యక్తికి సంబంధించిన గుడిసె విద్యుత్ షాక్‌తో పూర్తిగా కాలిబూడిదైందని తెలిపారు. వంట సామాగ్రితో పాటు బట్టలు, తినే గింజలు, బియ్యంతో సహా కాలిపోయింది. కొంత నగదు, తన కూతురు పెళ్లికోసం ఉంచిన బంగారం కాలిపోయాయని తెలిపారు. విద్యుత్ షాక్‌తో చెలరేగిన మంటలు అదుపు చేసే క్రమంలో చుట్టు పక్కల వారు వచ్చేసరికి అప్పటికే కాలిపోయింది. దాదాపు 3 లక్షల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. స్థానిక తహసిల్దార్‌ఆదేశాల మేరకు శనివారం ఆర్ఐ అనిల ్పంచనామానిర్వహించారు. ప్రభుత్వపరంగాఆదుకోవాలనిబాధితులు కోరారు.

పెండింగ్ సమస్యల పరిష్కారానికి ధరణి స్పెషల్ డ్రైవ్

చిన్నంబావి,మార్చి02 ప్రభాతవార్త : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ధరణిలో నెలకొన్న భూసమస్యలపై గత ఐదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని పలు భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్‌గా ప్రకటించి మార్చి 1 నుంచి 9వతేదీ వరకు ప్రత్యేక పరిష్కార బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిందని అందులో భాగంగా మండల పరిధిలో నెలకొన్న 201 భూ సమస్యలు పరిష్కారానికి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తహసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులు సమర్పించాలని అందుకు సంబంధించిన ధృవపత్రాలను సైతం అందజేయాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మండల తహసిల్దార్ ఇక్బాల్ డిప్యూటి తహసిల్దార్ శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా చిన్నంబావి మండల పరిధిలో పెండింగ్‌లో ఉన్న 201భూ దరఖాస్తులను పరిష్కరిస్తామని వారు తెలిపారు. సమస్యల పరిష్కారానికి వివిధ స్థాయిలో తహసిల్దార్, ఆర్టీఓ, కలెక్టర్ పరిధిలో పరిష్కారం మార్గాలలో ప్రజల భూ సమస్యలను పరిష్కరిస్తామని వారు తెలిపారు.

పెండింగ్ భూ దరఖాస్తులపై సమీక్షిస్తున్న తహసీల్దార్

రోడ్డునే ప్లాటుగా..

- రిజిస్ట్రేషన్ చేసిన వనపర్తి సబ్ రిజిస్ట్రార్
- తప్ప ఒప్పకుంటూ బాధితులకు బాండ్ ?
- 10మందిపై క్రిమినల్ కేసులు
- ఎస్ఆర్‌వో సస్పెండ్ ?

వనపర్తి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 2 ప్రభాతవార్త: మేం తలుచుకుంటే కానిదిఏముంది అనుకున్నారోమో..కచ్చా లేఅవుట్లను రిజిస్ట్రేషన్ చేయడమే కాదు..రోడ్డును కూడా ప్లాటుగా మార్చి రిజిస్ట్రేషన్ చేస్తామని నిరూపించారు వనపర్తి సబ్ రిజిస్ట్రార్. వివరాల్లోకి వెళ్తే..వనపర్తి పట్టణంలోని బ్లాకు నెంబర్ 4, 7లోని నర్సింగరాయ పల్లి శివారులోని రాఘవేందర్ వెంచర్‌లో సీబ్లాక్‌లో30,20 ఫీట్ల రోడ్లు ఏర్పాటు చేసి లేఅవుట్ చేశారు. కచ్చా లేవుట్లను రిజిస్ట్రేషన్ చేయొద్దని గత ప్రభుతం నిబంధనలు ఉన్నా తమకేమీ పట్టనట్లు వందలసంఖ్యంలో రిజిస్ట్రేషన్లు చేయడం కాదు.. ఏకంగా రోడ్డును కూడా ప్లాటుగా మార్చి రిజిస్ట్రేసన్ చేశారు. ఈతంతు అంతా వనపర్తి సబ్ రిజిస్ట్రార్ సారుకు తెలిసే జరగడం గమనార్హం. సర్వే నెంబర్ 274,279/అ, 280/ఆ,285/అ, 287,288/అ,280/అ,287, 288, 280,282,276,286,288/2,284/ఆ,285,288/1ఆ,298/ఆ,299/అ,285/ఆ,288/1ఆ,288/2,290/ఇ,లోని రోడ్లకు కేటాయిచిన 20, 30ఫీట్ల రోడ్డులల్లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారు. దస్తావేజునెంబర్ 15420/2023లోని ప్లాటు నెంబర్ 224/1, దస్తావేజు నెంబర్ 15419/2023లోని ప్లాటునెంబర్ 71/1, దస్తావేజు నెంబరు 15418/2023లోని ప్లాటు నెంబరు160/1, దస్తావేజు నెంబర్ 1117/20223లోని ప్లాటు నెంబర్ 154/1,154/2 దస్తావేజులను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారు. ఈమేరకు ఒప్పుకుంటూ బాధితులకు బాండ్ కూడా రాసి ఇచ్చినట్లు సమాచారం. అయితే ఈ వ్యవహారం మొత్తం 10మందిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేశారు. ఈమేరకు సదరు సబ్ రిజిస్ట్రార్‌ను సస్పెండ్ చేస్తూ డీఐజీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయినట్లు సమాచారం. అయితే సబ్ రిజిస్ట్రార్ గత రెండు వారాలుగా సెలవులో ఉన్నట్లు కార్యాలయ సిబ్బంది చెబుతున్నారు.

1,10,136 మంది పిల్లలకు పోలియో చుక్కలు

మహబూబ్‌నగర్ జిల్లాలో 676 బూతుల ద్వారా వ్యాక్సినేషన్

మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి02 ప్రభాతవార్త: మార్చి 3న జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమం అవగాహన కోసం శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథి: గా డిఎంహెచ్ఓ డా. కృష్ణ హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా పరిషత్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు పట్టణం నడి వీధుల నుండి నిర్వహించారు. ఈ ర్యాలీ అనంతరం మున్సిపల్ కార్యా లయంలో జరిగిన సమావేశంలో డిఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లాలోని 1,10,136 మంది పిల్లలకు 676 బూతుల ద్వారా 2824 మంది సిబ్బంది ద్వారా ఆదివారం పోలియోచుక్కలు వేయడంజరుగుతుంది. ఇందులో 203 మంది ఎఎన్ఎంలు, 869 మంది ఆశా కార్యకర్తలు,1124 మంది అంగన్‌వాడి కార్యకర్తలు,628 మంది వాలంటీర్లు తమ సేవలను అందిస్తున్నారు. ఆదివారం జరిగే బూతు కార్యక్రమంలో వేయిం చుకోని పిల్లలకు సోమ, మంగళవారాల్లో ఇంటింటికి తిరిగి పిల్లలకు పోలి యో చుక్కలు వేస్తారు. జిల్లాలోని1,94,227ఇండ్లను సందర్శించి ఐదు సంవత్సరాల్లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయడం జరుగు తుంది. మనదేశంలో ఇప్పటికే పోలియో నివారణ జరిగినా, మన చుట్టూ ఉన్న కొన్ని దేశాలలో పోలియో కేసులు రావడంవల్ల ముందు జాగ్రత్త చర్యగా మన దేశంలోని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి ఆదివారం పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌మహేశ్వర్‌రెడ్డి,రెడ్‌క్రాస్ ఛైర్మన్ నటరాజ్, బాబు ఎర్రెడ్డి, డిప్యూటి డిఎంహెచ్ఓ డా.శ్రీధర్‌రెడ్డి, డిఐఓ డా.శంకర్, పిఓ ఎంహెచ్ఎన్ డా.భాస్కర్ నాయక్, పిఓ టిబి డా. రఫీక్, డిఎంహెచ్ఓ డా. తిరుపతి, సిడిపిఓ, వారి సిబ్బంది ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వివిధ నర్సింగ్ కళాశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.

పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- పోలియో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : ఉప జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. వెంకట్‌దాస్

బిజినేపల్లి,మార్చి 02 ప్రభాతవార్త: వైద్యారోగ్య శాఖలో ఆదివారం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పోలియో కార్యక్రమాన్ని పిల్లల తల్లిదండ్రులు వినియోగించుకొని, విజయవంతం చేయాలని ఉప జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. వెంకట్‌దాస్ అన్నారు. శనివారం బిజినేపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి, బిజినేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పోలియో ఏర్పాట్లను పరిశీలించారు. పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వరకు గల పిల్లలందరికి తప్పనిసరిగా రెండు చుక్కల పోలియో మందును ఈ విడతలో వేయించాలని ఆయన సూచించారు. ఇటీవల గతంలో పోలియో చుక్కలు వేసుకున్నప్పటికి తిరిగి ఈ విడతలో తప్పనిసరిగా వేయించాలన్నారు. పోలియో చుక్కల కేంద్రాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని, ప్రయాణలో ఉన్న పిల్లల తల్లిదండ్రులు బస్టాండ్లలో వేయించాలని సూచించారు. పోలియో చుక్కలు, వ్యాక్సిన్ నాణ్యత ప్రమాణాలు పాటించడంలో, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సోమ, మంగళవారం నియమిత సిబ్బంది ఇంటింటా పోలియో చుక్కలు వేశారా లేదా పరిశీలించి, వేయని వారికి ఇంటి వద్దనే అర్హులైన పిల్లలకు చుక్కలు వేయాలని సూచించారు. ఇటుక బట్టీల తయారీ, కోళ్లఫామ్, గ్రామానికి ఆవాస దూరంలో ఉన్న కుటుంబాల్లో చిన్నారులను గుర్తించి మొబైల్ యూనిట్ల ద్వారా ప్రత్యేకంగా పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. అన్ని రూట్లలో పోలీయో పర్యవేక్షకులు విధిగా పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు డా. ఎం. శివకుమార్, డా. మేఘన, అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్.శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్

పాన్‌గల్,మార్చి2,ప్రభాతవార్త: ఇంటర్ పరీక్షల కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సమయనికి చేరుకుని పరీక్షలను ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలను రాయాలని సూచించారు. పరీక్షల నిర్వహణ తీరును, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించినమౌలిక వసతులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు. ఎంతమంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని చీఫ్ సూపరిటెండెంట్ వెంకటేష్ ని అడిగి ప్రశ్నించగా. ఆయన స్పందిస్తూ 78 మంది విద్యార్థులకు గా ను ఎవరు కూడా గైర్హాజరు కాలేదని కలెక్టర్ కు తెలిపారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవంజరుగుతున్న తరుణంలో కలెక్టర్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. మధ్యాహ్నభోజన మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎం.ఈ.ఒలక్ష్మణ్‌నాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అలీ వెల విష్ణువర్ధన్‌రెడ్డి ఉపాధ్యాయులు కలెక్టర్ వెంట ఉన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల కుటుంబానికి 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్

ప్రత్యేక అధికారిని ఆదుకోవాలని కోరుతున్న దృశ్యం

కొల్లాపూర్,మార్చి 02ప్రభాతవార్త : కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలం దేవుని తిర్మలాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీలో పని చేస్తున్న వాటర్ మ్యాన్ సుధాకర్ ప్రమాదవశాత్తు మంచినీటి ట్యాంకులో పడి మృతి చెందాడు. మృతుని కుటుంబానికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి. ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ స్పెషల్ అధికారి లక్ష్మణ్ నాయక్‌తో మాట్లాడి దహన సంస్కారాల కోసం పదివేల రూపాయలు ఇప్పించడం జరిగింది. గ్రామ పంచాయతీ వాటర్‌మెన్ సుధాకర్ కుటుంబం నిరుపేద కుటుంబం అని అతనికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం. మల్లేష్, గ్రామ పంచాయతీ వర్కర్లు యూనియన్ మండల అధ్యక్షులు ఇంద్రకంటి బాలస్వామి, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజేందర్, రవి, కుర్మయ్య, నాగమ్మ, కమలమ్మ, సాలమ్మ, ఎల్లమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జ్యోతిభా పూలే బాలికల గురుకుల పాఠశాలను పరిశీలించిన కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి,మార్చి 02 ప్రభాతవార్త : జిల్లాలోని మరికల్ పట్టణంలో గల మహాత్మ జ్యోతిభా పూలే బాలికల గురుకుల (కోటకొండ) పాఠశాలను శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు తిరిగి విద్యాబోధనను చూశారు. ఒకతరగతి గదిలో కొనసాగుతున్న డిజిటల్ క్లాస్‌కు వెళ్లి విద్యార్థులు తిలకిస్తున్న పాఠ్యాంశాన్ని ఆయన పరిశీలించారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని, వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని ఆ పాఠశాల ప్రిన్సిపల్ హబీబ్ ఉన్నిసాకు కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థుల వసతి, సదుపాయాల గురించి ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మొత్తం 480 మంది విద్యార్థులకు గాను 444 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లకు అదనంగా ఇంకా కొన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని, అలాగే పాఠశాల చుట్టు ప్రహరీ అవసరమని పాఠశాల ప్రిన్సిపల్ కలెక్టర్‌ను కోరారు. ఈ విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

ఇసుక రీచ్‌ను తనిఖీ చేసిన ఆర్ఐ

ఆన్‌లైన్ ద్వారానే ఇసుక సరఫరా చేస్తాం : ఆర్ఐ శ్రీశైలం

మక్తల్,మార్చి 02 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని సంకల్పంతో జిల్లా కలెక్టర్ పెద్ద ఎత్తున ఆక్రమిస్తూ రవాణాలకు అడ్డుకట్ట వేశారని చెప్పవచ్చు. మక్తల్ మండల పరిధిలోని దాసరదొడ్డిలో రెండు ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేశారు. వీటిద్వారా జిల్లాలో ఉన్న అన్ని మండలాలకు గ్రామాలకు ప్రభుత్వ పాలసీ ద్వారా ఆన్‌లైన్ ఇసుక సరఫరాను కొనసాగిస్తున్నారు. ఇసుక ఆన్‌లైన్ బుక్ చేసుకున్న మూడు రోజులలోనే ఇసుకను ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంచడం కొరకు ప్రయత్నిస్తున్నామని ఎవరు కూడా దళారులను నమ్మకుండా ఆన్‌లైన్ ద్వారానే ఇసుకను అనుమతి పొందాలని ఆర్ఐ శ్రీశైలం సూచించారు. దాసరిదొడ్డి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ద్వారా ఇప్పటివరకు అన్ని గ్రామాలలో బుక్ చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అనుమతులతో ఇసుకను సరఫరా చేస్తున్నామని నాణ్యమైన ఇసుకను అందిస్తున్నామనిఅందుకొరకు ప్రతిఒక్కరు కూడా సహకరించాలని రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజల అవసరాల కొరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నా మని అందరూ కూడా ఆన్‌లైన్ ద్వారానే పొందాలని సూచించారు. కార్యక్రమంలో దాసర్‌దొడ్డి, గ్రామఇసుక రీచ్ యజమాని లక్ష్మినారాయణ, ఎస్ఆర్ ఆంజనేయులు, లక్ష్మణ్ ఉన్నారు.

ఆన్‌లైన్ మెసాలపై అప్రమత్తంగా ఉండాలి

- జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి

అవగాహన కల్పిస్తున్న సీఐ ఆదిరెడ్డి. హాజరైన విద్యార్థులు

జడ్చర్ల,మార్చి 2 ప్రభాతవార్త: ఆన్‌లైన్ మోసాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా విద్యార్థులకు అవగాహన అవసరమని జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి అన్నారు. జడ్చర్లలోని డా. బీఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైం, ఆన్‌లైన్ మోసాలు, రోడ్డు భద్రత, మానవ అక్రమ రవాణా, మత్తు పదార్థాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సురక్షా కళాజాత బృందం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, మానవ అక్రమ రవాణ, బాల్యవివాహాలు, ఆన్‌లైన్‌మోసాలు ఎలా జరుగుతాయో వివరించారు. మోసాలు జరిగినప్పుడుఎలా వ్యవహరించాలి, చేయాల్సి నతక్షణ పనులను క్షుణ్ణంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా అమ్మాయిలు ఎలా ఉచ్చులో పడుతునానరో పేర్కొన్నారు. అనంతరం కళాజాత బృందాన్ని,సీఐ ఆదిరెడ్డిని కళాశాల అధ్యాపక, విద్యార్థి బృందం సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అప్పీయ చిన్నమ్మ, బొటానికల్ గార్డెన్ సమన్వయకర్త సదాశివయ్య, అధ్యాపకులు మంజుల, విఠల్, మాధవి, జగన్, బాలరాజు పాల్గొన్నారు.

కార్యకర్తలను కలుపుకొని వెళ్లండి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పట్టణ కాంగ్రెస్ నాయకులు

వనపర్తి టౌన్, మార్చి2 ప్రభాతవార్త: వనపర్తిలో సీనియర్ నాయకుడిగా, మాజీ మంత్రిగా చిన్నారెడ్డి సేవలు గుర్తించినందుకే పార్టీ అధిష్టానం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి పదవి ఇచ్చిందని, అందుకు కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ కమిటీ అధిష్టానానికి కృతజ్ఞతలు, చిన్నారెడ్డికి శుభాకాంక్షలు తెలిపింది. ఈమేరకు వనపర్తిలో మీడియా సమావేశం నిర్వహించారు. చిన్నారెడ్డి ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం కాకుండా అందరినీ కలుపుకొని వెళ్లాలని కోరారు. కార్యకర్తలందరికీ న్యాయం చేయాలని మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడువీర్ల విజయ్ చందర్‌కోరారు. కార్యక్రమంలో సతీష్, కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు బ్రహ్మచారి, సత్యం, జయసుధ, మధు గౌడ్, సుమిత్ర, యాదగిరి, విభూతి నారాయణ, బండారు రాధాకృష్ణ, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, రఘు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఊరికి దూరంగా సెల్ టవర్ నిర్మించాలి

సిపిఎం గ్రామ కార్యదర్శి జల్లాపురం సురెందర్

కొల్లాపూర్,మార్చి 02 ప్రభాతవార్త: మండల పరిధిలోని యన్మన్‌బెట్ల గ్రామంలో గృహ సముదాయాల మధ్యలో ఎయిర్‌టెల్ సంస్థ నిర్మిస్తున్న సెల్ టవర్‌ని గ్రామ సిపిఎం పార్టీ కార్యదర్శి జ